క్లుప్తంగా

నేడు పింఛన్ల పంపిణీ

బేస్తవారిపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నూతనంగా మంజూరైన ఫించన్లను ఎమ్మెల్యే అన్నా రాంబాబు బుధవారం పంపిణీ చేస్తారని ఎంపీడీఓ ఎస్. చెన్నకేశవరెడ్డి తెలిపారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు 243 మంజూరయ్యాయని, ఉదయం 10 గంటలకు పంపిణీ జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటలకు జరిగే మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారన్నారు.

నేడు నూతన పింఛన్ల పంపిణీ

పొదిలి రూరల్: మండలంలోని 17 సచివాలయాల పరిధిలో నూతనంగా మంజూరైన వివిధ రకాల సామాజిక పింఛన్లను స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం పంపిణీ చేయనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, షేక్ నూర్జహాన్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి హాజరవుతారన్నారు.

నంద్యాలకు వెళ్లి పింఛన్ పంపిణీ


పింఛన్ అందజేస్తున్న వలంటీర్

గిద్దలూరు రూరల్: నగర పంచాయతీ పరిధిలోని కొప్పువారివీధిలో నివాసం ఉంటున్న ఎస్.కె.సారాంబీ అనే వృద్ధురాలు అనారోగ్యానికి గురై మెరుగైన వైద్యం కోసం నంద్యాల్లోని ఆమె కుమార్తె ఇంటి వద్ద చికిత్స పొందుతోందని తెలుసుకున్న వలంటీర్ గందె హులేష్‌కిషోర్ మంగళవారం ఆమె వద్దకు వెళ్లి పింఛన్ అందజేశాడు. ఇంత దూరం వచ్చి పింఛన్ అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేసింది.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

బేస్తవారిపేట: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని బేస్తవారిపేట, కంభం మండలాలకు అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ బి. నాగమయి తెలిపారు. బేస్తవారిపేట మండలంలోని పందిళ్లపల్లె-2 ఎస్సీ, జేబీకే పురం-1 ఎస్టీ, ఎంపీ చెరువు ఓసీ, ఆయా పోస్టులకు.. పందిళ్లపల్లె-1 ఓసీ, బేస్తవారిపేట-5 ఓసీ, సలకలవీడు ఓసీ, కంభం మండలంలోని కందులాపురం రైల్వే-1 ఓసీ, రావిపాడు-1 ఓసీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

గ్రామీణుల చెంతకు ఫ్యామిలీ డాక్టర్


ప్రజలకు అందుతున్న సేవలు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ

తాళ్లూరు: గ్రామీణ ప్రాంతాల్లో పేదల చెంతకు వైద్యసేవలు చేర్చేందుకే ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టినట్లు డిప్యూటీ డీఎంహెచ్ఓ మాధవీలత అన్నారు. మల్కాపురంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో అందుతున్న వైద్య సేవలను క్షేత్ర స్థాయిలో మంగళవారం పరిశీలించారు. వైద్యసేవలు అందుతున్న తీరు, సిబ్బంది పనితీరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇతర సర్వేల గురించి ఆరా తీశారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి చిన్నారులతో కలిసి భోజనం చేశారు. తాళ్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఖాదర్ మస్తాన్‌బీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. తూర్పుగంగవరం పీహెచ్‌సీని డిప్యూటీ డీఎంహెచ్ఓ మాధవీలత మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య, ఆశ కార్యకర్తల సమావేశంలో పాల్గొని పలు కార్యక్రమాలపై సమీక్షించారు. తూర్పు గంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారి బి. రత్నం పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న మహిళకు ఆర్థిక సాయం

గిద్దలూరు రూరల్: అనారోగ్యానికి గురై కాలును కోల్పోయి మంచానికే పరిమితమైన అల్లం జ్యోతి అనే మహిళకు విశ్రాంత ఉపాధ్యాయుడు ఎం.రాంభూపాల్‌రెడ్డి రూ.5 వేలు అందజేశారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, సంఘ సేవకులు బి.ఎస్.నారాయణరెడ్డి, చిన్ని స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శ్రీకాంత్, తదితరులున్నారు.

జేవీవీ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాసులు

రాచర్ల: మండల కేంద్రమైన రాచర్లలోని స్పందన స్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను జనవిజ్ఞాన వేదిక గిద్దలూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు మంగళవారం అవిష్కరించారు. జనవిజ్ఞాన వేదిక రాచర్ల మండల అధ్యక్షుడు యస్.మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పేర్ల సుధీర్‌కుమార్‌రెడ్డి, స్పందన స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు ఆదర్శనీయం


ముండ్లమూరు: ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు


మార్కాపురం: శిరోమణిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ మురళి, సిబ్బంది

యర్రగొండపాలెం: బాలికలు సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ సూచించారు. మంగళవారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక బీసీ ఎంపీపీఎస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళా విద్యపై వ్యతిరేకత ఉన్న కాలంలో ఆమె తన భర్త జ్యోతిరావుపూలే భావాలను పునికిపుచ్చుకొని తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయిపూలే అని కొనియాడారు. అనంతరం మండలంలోని పాఠశాలల్లో తక్కువ సెలవులు వాడుకొని ఎక్కువ సమయం స్కూళ్లకు కేటాయించిన మహిళా ఉపాధ్యాయులు డి.పోలమ్మ, భువనేశ్వరి, షేక్.రజియాను ఘనంగా సన్మానించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సర్పంచ్ అరుణాబాయి, ఎంఈవో పి.ఆంజనేయులు, హెచ్ఎం వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు శ్రీరాములు, ఎ.రామయ్య, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

త్రిపురాంతకం: మహాత్మ సావిత్రిబాయి పూలే జయంతిని సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. త్రిపురాంతకం బాలవిహార్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సామాజిక సమరసత వేదిక సభ్యులు, బాలవిహార్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్‌కు సావిత్రిబాయి పూలే అవార్డు

మార్కాపురం టౌన్: మండలంలోని మిట్టమీదిపల్లిలో ఏపీ మోడల్ స్కూల్‌లో సోషల్ టీచర్‌గా పనిచేస్తున్న శిరోమణికి ఢిల్లీలోని భారతీయ దళిత్‌సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే అవార్డును గత నెల 12న ఢిల్లీలో అందించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ మురళి ఆధ్వర్యంలో పూలే జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కన్యాశుల్కం నాటకాన్ని విద్యార్థులతో ప్రదర్శింపజేస్తు బోధించటం అభినందనీయమన్నారు. పాఠశాలలో మొక్కలు నాటుతూ సంరక్షించారన్నారు. మోడల్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: నిమ్నవర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే గొప్ప మహిళ అని బీసీ నాయకులు కంచర్ల కోటయ్యగౌడ్ అన్నారు. పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో గల పూలే విగ్రహానికి మంగళవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ ఆమె గురించి తెలుసుకోవాలన్నారు. బీసీ నాయకులు బ్రహ్మయ్య, పాలకవీటి చెన్నయ్య, తూర్పునాటి చెన్నయ్య,కొత్తకోట పెద్దిరాజు, అద్దంకి మధు, మేకల బయ్యన్న పాల్గొన్నారు.

కొనకనమిట్ల: స్త్రీ అభ్యుదయానికి, బాలికల విద్యకు శ్రీకారం చుట్టిన ధీరోధాత్రి సావిత్రి బాయి పూలే అని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి, స్థానిక జెడ్పీ పాఠశాల హెచ్ఎం రామాంజనేయులు అన్నారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. మహిళా ఉపాధ్యాయులు మల్లేశ్వరి, పద్మజ, సుభాషిణిలను ఘనంగా సన్మానించారు.

కంభం: సావిత్రిబాయి పూలే 192వ జయంతిని మంగళవారం యల్. కోట ప్రాథమిక పాఠశాల, జిల్లాపరిషత్ బాలికోన్నతపాఠశాల నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సైన్స్ ఉపాధ్యాయురాలు సుమిత్రా దేవి పాఠశాలకు సౌండ్ సిస్టం బహూకరించారు. హెచ్ఎం అమూల్య, కొండా నాగేశ్వరరెడ్డి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

దర్శి: విద్యార్థులు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని తమ జీవిత పయనం కొనసాగించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ కవిత సూచించారు. స్థానిక డిగ్రీ కళాశాల, కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో దళిత రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ కవిత మట్లాడుతూ ప్రస్తుతం మహిళలు విద్యావంతులుగా ఎదిగారంటే అందుకు సావిత్రిబాయి విద్యావ్యవస్థలో వేసిన పునాదులే కారణమన్నారు. కస్తూరిబా గాంధీ పాఠశాలలో డిప్యూటీ తహసీల్దార్ రవిశంకర్ మాట్లాడుతూ పూలే బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్ నరేష్, గంథం వేణు, రమేష్, సురేష్, సుజాత, ఏఎస్‌డబ్ల్యూఓ రజియాబేగం, సీడీపీఓ హెచ్ భారతి, కావూరి నాగమణి, కిరణ్, మార్క్, ప్రేమ్‌కుమార్, జూపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ముండ్లమూరు: దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, మహిళా విద్యకు తన జీవితాన్ని త్యాగం చేసిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉపాధ్యాయినులను ప్రిన్సిపాల్ కె. పూర్ణచంద్రరావు అధ్యక్షతన సన్మానించారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయిపూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయినులను పూలమాలలతో సన్మానించారు. సావిత్రిబాయి పూలే మహిళా విద్య కోసం చేసిన సేవలను కొనియాడారు.


త్రిపురాంతకంలో సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళి


వై.పాలెంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీపీ తదితరులు


దర్శి: డిగ్రీ కళాశాలలో..

వృద్ధులకు అండగా పింఛన్లు


సజ్జలకు అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం టౌన్: వృద్ధాప్యంలో పింఛన్ అండా ఉంటుందని.. సకాలంలో అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం ద్వాక్రా బజారులో నూతనంగా మంజూరైన పింఛల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సుమారు 35 వేల కుటుంబాలను కలిసినట్లు చెప్పారు. అర్హతే ప్రమాణికంగా పింఛన్లు మంజూరు చేస్తున్నారన్నారు. చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీ కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఏటా 250 రూపాయలు పెంచుకుంటూ ఈనెల నుంచి 2750 అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, జెడ్పీటీసీ బాపన్‌రెడ్డి, ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి, డీడీఓ సాయి కుమార్, ఎంపీడీవో నరసింహులు, మండల వైస్ ఎంపీపీలు బండి లక్ష్మీదేవి, లక్ష్మమ్మ, ఏఎంసీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, కమిషనర్ గిరికుమార్, కౌన్సిలర్‌లు డాక్టర్ కనకదుర్గ, సిరాజ్, డి.ప్రసాద్, రంగలక్ష్మీ, కరిముల్లా, వనజాక్షి, నాయకులు గుంటక వెంకటరెడ్డి, బాబి, ఉత్తమ్, ఉస్మాన్, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్‌లు దొడ్డా భాగ్యలక్ష్మీ, హర్షిత, ప్రసాద్, సిరాజ్, కె.నగేష్, వనజాక్షి, షెక్షావలి, కొత్తా కృష్ణ, బుశ్శెట్టి నాగేశ్వరరావు, నాగఅరుణ, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, డాక్టర్ కనకదుర్గ, ఉత్తమ్‌కుమార్, తదితరులు పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని సోమవారం విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కలిశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మంజూరు చేయించాల్సిన పనులపై చర్చించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీర్జా షంషీర్ అలీబేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీ కృష్ణ, పార్టీ నాయకులు ఎస్.రామసుబ్బారెడ్డి, జి.రమణారెడ్డి తదితరులున్నారు.

జనరంజకంగా జగనన్న పాలన


లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ

కొనకనమిట్ల: జనరంజకంగా జగనన్న పాలన సాగుతోందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం మండలంలోని ఎదురాళ్లపాడు గ్రామం, ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ గొలమారి భవాని తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ చక్కెర వెలుగొండయ్యలతో కలిసి పర్యటించారు. గొలమారి చెన్నారెడ్డి, కుర్రా పోలయ్యయాదవ్, పందిటి ఏసేబు, పులుకూరి దేవసహాయం, నాగయ్య పూలతో స్వాగం పలికారు. మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సర్పంచ్ గొలమారి భవాని తిరుపతిరెడ్డి , వైస్ ఎంపీపీ గొంగటి జెనీఫా, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, టి. చినవెంకటరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, వినోద్, బూదాల థామస్, మాజీ మండల పార్టీ కన్వీర్ రాచమళ్ల వెంకటరామిరెడ్డి, నాయకులు కంకణాల రమేష్, మందలపు శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్‌లు పాలూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు, ప్రకాష్‌రెడ్డి, బోయిన వెంకటేశ్వర్లు యాదవ్, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏపీఎం గోపాలకృష్ణారెడ్డి, ఏఓ ప్రసన్న రంగలక్ష్మీ, వెలుగొండ దేవస్థానం చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, స్థానిక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి


మాట్లాడుతున్న సీఐ రాగమయి

మార్కాపురం టౌన్: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సెబ్ సీఐ రాగమయి అన్నారు. మంగళవారం కమలా జూనియర్ కళాశాల ఆడిటోరియంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వాడకంతో వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం వలన విద్యార్థుల భవిష్యత్ నాశనం అవుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ అమ్మినా, కొన్నా.. కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే తమకు తెలపాలన్నారు. ఎస్సై పద్మజ, వైస్ ప్రిన్సిపాల్ వెంకటశేషులు, అధ్యాపకులు కిషోర్, చంద్ర, సుధాకర్ పాల్గొన్నారు.

మత్తు పదారార్థలతో జీవితాలు నాశనం

పొదిలి: మత్తు పదార్థాల వల్ల భవిష్యత్ నాశనం అవుతుందని.. సెబ్ సీఐ ఖాజా మొహిద్దీన్ చెప్పారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలికలకు అవగాహన కల్పించారు. ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కౌమార దశలో దురలవాట్లకు లోనయ్యే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హెచ్ఎం సోమయ్య, ఎస్సై రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి బహూకరణ


క్రీడా పరికరాలు అందజేస్తున్న జినుకూటి జాన్‌బాబు

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దర్శక నిర్మాత జినుకూటి జాన్‌బాబు లక్ష రూపాయల విలువైన క్రీడా సామగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత జాన్‌బాబు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఎంచుకుని క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 120 యోగా నెట్లు, 8 వాలీబాళ్లు, నెట్లతో పాటు యాంప్లిఫయర్, మైక్‌సెట్‌ను దాత అందజేశారని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం సలాం, ఫిజికల్ డైరెక్టర్ రామానాయక్, సుబ్రహ్మణ్యం, మహేష్‌రెడ్డి, అయూబ్, నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొని జాన్‌బాబును ఘనంగా సత్కరించారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కొనకనమిట్ల: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం సాయంత్రం మండలంలోని కొత్తపల్లి, కొత్తపల్లి ఎస్సీ కాలనీల్లో నిర్వహిస్తారని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, పార్టీ నాకులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని వివరించారు.

సంక్షేమ పాలన జగన్‌కే సాధ్యం

● ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్


పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

కురిచేడు: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పాలన సాగించడం ఒక్క వైఎస్ జగన్‌మోహనరెడ్డికే సాధ్యమని దర్శి శాసనసభ్యుడు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాలకులు చేసే మంచి పనులు కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాదని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చేయాలన్నారు. నియోజకవర్గంలో డప్పు, చర్మ కళాకారులకు పింఛన్లు ఇప్పించడంలో సఫలీకృతుడనయ్యానని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. కురిచేడు మండలంలో 8 మంది చర్మ కళాకారులకు, 27 మంది డప్పు కళాకారులకు పింఛన్లు కొత్తగా ఇప్పించినట్లు తెలిపారు. అనంతరం నూతనంగా పింఛన్లు మంజూరైన వారికి వాటిని పంపిణీ చేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ కేసనపల్లి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు బుల్లం వెంకట నర్సయ్య, కానాల శివారెడ్డి, సోమవరపు అంకారావు, ఆవుల లక్ష్మీవెంకటరెడ్డి, కురిచేడు, పెద్దవరం, పడమరగంగవరం సర్పంచ్‌లు కేసనపల్లి కృష్ణయ్య, మార్లెళ్ల కాశీ చెన్నకేశవులు, కాసు భాస్కరరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు అన్నెం అరుణ, కురిచేడు సొసైటీ ప్రెసిడెంట్ మర్రి సుబ్రహ్మణ్యం, ఫిషరీస్ బోర్డు రాష్ట్ర సలహాదారుడు షేక్ సైదా, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ కాశీం, ఎంపీడీఓ భవ్య, తహసీల్దార్ షేక్ నాగూల్‌మీరా, ఎంఈఓ ఆర్. వస్త్రాంనాయక్, ఏపీఎం సైమన్, ఏపీఓ నాగప్రసాద్, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, మేరువ సుబ్బారెడ్డి, తెల్లమేకల వెంకటేశ్వర్లు, గొట్టిపాటి బాలకోటయ్య, సాదం నాసరయ్య, బెల్లం చంద్రశేఖర్, వైవీ సుబ్బయ్య, ఆసుపల్లి చెన్నారెడ్డి, జ్యోతి అంకారావు, పోతిరెడ్డి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

దర్శి: మండలంలో నూతనంగా మంజూరైన 110 మంది లబ్ధిదారులకు నూతన పింఛన్‌లు మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.2 వేలు ఉన్న పింఛన్‌ను రూ.2,750 అందిస్తున్నారని చెప్పారు. మరుసటి సవత్సరం రూ.3 వేలు కూడా ఇచ్చి మాట తప్పని మడమతిప్పని నేతగా ముఖ్యమంత్రి నిరూపించుకుంటారని స్పష్టం చేశారు. పింఛన్‌లు తీసివేశారంటూ వస్తున్న ప్రచారం కేవలం అపవాదులేనని కొట్టి పారేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తున్నామని ఎమ్మెల్యే మద్దిశెట్టి స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ఓట్లేసి గెలిపించాలని సూచించారు. ఎంపీడీఓ కుసుమకుమారి, ఎంపీపీ సుధాఅచ్చయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ వైవీ సుబ్బయ్య, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఎంపీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు బాదం చిన్నరెడ్డి, విజయ్, అంకాల శ్రీను పాల్గొన్నారు.

దొనకొండ: 2019 ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల్లో ప్రతి ఒక్కటి నెరవేర్చి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిదేనని, ఆయనకు మనం రుణపడి ఉంటామని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ చేసేందుకు ఆయన విచ్చేశారు. చిన్నారుల దగ్గర నుంచి పెద్దల వరకు సంక్షేమం అందుతోందని, దీంతో ప్రతి కుటుంబం సంతోషంగా ఉన్నట్లు గుర్తు చేశారు. కుల, మత, వర్గాలకు అతీతంగా అర్హులైన అందరికీ పింఛన్ పంపిణీ చేస్తున్నామన్నారు. దర్శి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. వలసలు నివారించేందుకు దొనకొండ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య నిర్మూలించాలని, వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి కోరారు. ఎంపీడీఓ వసంతరావునాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్ కుమారి దేవానంద్, జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్, వైస్ ఎంపీపీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, మిట్టా కోటిరెడ్డి, మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, మాజీ జెడ్పీటీసీ గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ రాచగొర్ల వెంకటయ్య, మండల కో ఆప్షన్ షేక్ గఫార్, స్థానిక ఎంపీటీసీ గుంటు అమ్మాజీ అజయ్, తహసీల్దార్ కాలే వెంకటేశ్వరరావు, ఎంఈఓ ఎస్.సాంబశివరావు, ఈఓఆర్డీ ఎస్.డేవిడ్ పాల్గొన్నారు.

వేడుకగా శ్రీవారి శాంతి కల్యాణం

రేగడపల్లి (కొనకనమిట్ల): మండలంలోని వాగుమడుగు పంచాయతీ రేగడపల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటిదశి పురస్కరించుకొని సోమవారం రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి శాంతి కల్యాణం నిర్వహించారు. ఉభయ దాతలు పాల్గొని కల్యాణాన్ని జరిపించారు.

సమన్వయంతో పనిచేస్తే సమస్యల పరిష్కారం

గిద్దలూరు రూరల్: వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు నాసరి శ్రీనివాసులు, అక్కి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని అర్బన్ కాలనీలోని సచివాలయంలో మంగళవారం వలంటీర్లు, నూతనంగా ఏర్పాటు సచివాలయం కన్వీనర్లకు సన్మాన సభ నిర్వహించారు.13వ వార్డు కౌన్సిలరు నాసరి సుభాషిణి, 14 వ వార్డు కౌన్సిలరు బాలిరెడ్డి, వలంటీర్లు, కన్వీనర్లు పోతుగంటి లక్ష్మీ, షేక్ అబ్దుల్ రెహమాన్, చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

రాచర్ల: దాతల సహాయం మరువలేనిదని కస్తూర్బా ప్రిన్సిపాల్ హనుమాదేవి అన్నారు. చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ అధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

హెల్త్ సూపర్‌వైజర్‌కు ఘన వీడ్కోలు

తర్లుపాడు: మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌గా పనిచేసిన పల్నాడు జిల్లా బదిలీ అయిన హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్‌కు మంగళవారం తర్లుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ జేవీ సింధూజ ఆధ్వర్యంలో వీడ్కోలు సభను నిర్వహించారు. డిప్యూటీ డీఎం హెచ్ఓ డాక్టర్ కె.రాహుల్ మాట్లాడుతూ వృత్తిపట్ల సుధాకర్ అంకితభావం కలవారన్నారు. డాక్టర్‌లు నిస్సీ, ప్రతిభ, సిబ్బంది బాలవిజయకుమారి, తులసీ ప్రసాద్, రవికిరణ్, నగేష్, నాయకులు పుల్లయ్య, అక్బర్ అలీ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

చెంచులకు తిరుమల దర్శనం

గిద్దలూరు రూరల్: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుమల శ్రీ వాణి ట్రస్టు ద్వారా మండలంలోని దిగువమెట్ట సమీపంలో గల చెంచుకాలనిలోని 47 మంది చెంచులకు మంగళవారం తిరుమలకు ఉచితంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి దర్శన భాగ్యం కల్పించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా చెంచులకు స్వామివారిని ఉచితంగా దర్శించుకునే అవకాశం కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

నిర్వాసితులకు న్యాయం చేయండి


ఎస్‌డీసీకి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

మార్కాపురం: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ముంపుకు గురౌతున్న గొట్టిపడియ నిర్వాసితులకు న్యాయం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గాలి వెంకట్రామిరెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటసుబ్బయ్యకు గొట్టిపడియ గ్రామంలో మంగళవారం వినతిపత్రం అందించారు. గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో పలువురితో కలిసి మాట్లాడారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఆర్ఆర్ ప్యాకేజి ఇవ్వాలని, 2019 వరకు నష్టపరిహారం పంపిణీకి ఇచ్చిన కటఆఫ్ తేదీని నిర్వాసితులకు డబ్బు ఇచ్చే రోజు వరకు పొడిగించాలన్నారు. వైఎస్సార్ సీపీ నేతలు వేల్పుల చెన్నారెడ్డి, తుమ్మా వెంకటరెడ్డి, బుర్రి చిన్నవెంకటేశ్వర్లు, మండ్ల శ్రీనివాసులు, గుమ్మా బాలనాగయ్య పాల్గొన్నారు.